# ఉరవకొండ నియోజకవర్గంలో 2,22,723కు చేరిన ఓటర్ల సంఖ్య..!

**-ఎస్ఎస్ఆర్‌కు ముందు ఓటర్లతో పోల్చితే 5,468 ఓటర్ల పెరుగుదల**

**-పురుషులు 1,09,905, మహిళలు 1,12,788, థర్డ్ జండర్స్ 30**

**-పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 2,883 మంది అధికం**

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త**



149 ఉరవకొండ అసెంబ్లీ నియోజక వర్గంలో ఓటర్ల సంఖ్య 2,22,723కు చేరింది. ఇందులో పురుష ఓటర్లు 1,09,905, మహిళా ఓటర్లు 1,12,788, థర్డ్ జండర్ ఓటర్లు 30 మంది ఉన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) ప్రారంభానికి ముందు 05-01-24 తేదీ నాటికి నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,17,255 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 1,08,340 మంది, మహిళా ఓటర్లు 1,08,893 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 22 మంది ఉన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ముగిసిన జాతీయ ఓటరు దినోత్సవం జనవరి 25న అధికారులు ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. తాజా ఓటర్ల జాబితామేరకు 11,717మంది ఓటర్లనుచేర్చి 7,631మందిని వివిధ కారణాలతో తొలగించారు. ఈ లెక్కన నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పూర్వపు ఓటర్ల సంఖ్యతో పోల్చితే 5,468 మంది ఓటర్లు పెరిగారు. తాజా ఓటర్ల జాబితాలో పురుష ఓటర్ల ఉంటే 2,883 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉండటం విశేషంగా చెప్పాలి. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులపై ఇటు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, అటు నరసాపురం ఎంపీ రఘురామక్రిష్ణంరాజు ఎన్నికల సంఘానికి పిర్యాదులు చేసిన క్రమంలో అధికారులు ఆచితూచి అడుగులువేసి చేర్పులు, తొలగింపులు చేపట్టడం విషయం.

# వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరవు

**-లత్తవరం, లత్తవరం తండాల్లో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం**

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త**



గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరవని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివరించారు. ఉరవకొండలోని మహాత్మా డిగ్రీ, జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో మండల పరిధిలోని లత్తవరం, లత్తవరం తండాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారం రోజులపాటు చేపట్టిన ప్రత్యేక శిబిరం చివరిరోజు బుధవారం గ్రామాల్లో మాస్కులవినియోగం, శానిటైజర్లు ఉపయోగించడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం తదితర అంశాలపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసినసభకు లత్తవరంతండా ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుడు నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరుకాగా ఆయన చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహాత్మా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.బసవరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమన్న, ఏఓ డా॥కె.కె.ప్రసాద్, సీనియర్ అధ్యాపకులు సంపత్, ఎన్ఎస్ఎస్ పీఓ సత్యనారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్ల తండాలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

**-సిబ్బందితో ప్రతీజ్ఞ చేయించిన వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్**

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త**



ప్రతీజ్ఞ చేయిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్

మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామంలో బుధవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ జనవరి 30 నుండి ఫిబ్రవరి 12 వరకు చేపట్టిన కుష్టు వ్యాధిపై ప్రచార కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, మందుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియమ్ లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని చర్మం, నరాలపై ప్రభావం చూపుతుందన్నారు. శరీరంపై స్పర్శలేని రాగి మచ్చలు ఉంటాయని అవి ఉన్నవారు వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి బహుళ ఔషద చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణకు కృషి చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, ఎంపీహెచ్ఎస్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 2న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక

**అమరాపురం,జనవరి 31,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అమరాపురంనకు ఫిబ్రవరి 2న మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేస్తున్నట్లు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ ఎం.వాగేష్ తెలిపారు.మండల కేంద్రంఓ ఉన్న వీర శైవ కళ్యాణమండపం నందు మధ్యహ్నం రెండు గంటలకు జరిగే సమావేశానికి పార్లమెంట్ అభ్యర్ది శాంతమ్మ,మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త ఈర లక్కప్ప తదితరులు విచ్చేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.కావున మండలంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంతరాజుతొ సమావేశమైన వైకాపా సీనియర్ నాయకులు

**అమరాపురం,జనవరి 31,ప్రభాతవార్త:**



బెంగళూరులో వైకాపా సీనియర్ నాయకులు కలయిక

మడకశిర నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యందు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని తప్పించి ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి గుడిబండ మండలం పళారం గ్రామానికి చెందిన ఈర లక్కప్పను మడకశిర నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం విధితమే. అందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హలుకూరి కాంతరాజును బెంగళూరులో ప్రస్తుతం వైకాపా ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి,వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి.శివకుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసి గోవర్ధన్‌రెడ్డి,వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం,వాగేష్‌లు కలసి ప్రస్తుత రాజకీయ పరిస్తులపై చర్చించడంతో పాటు వైకాపా అభ్యర్థి ఈర లక్కప్ప విజయానికి సహకరించాలని వారు కోరారు.అయితే దీనిపై హలుకూరు కాంతరాజు స్పందిస్తూ త్వరలోనే తన మిత్రులు,శ్రేయోభిలాసులతో చర్చించి నార్ణయం తీసుకుంటానని తెలిపినట్లు అయన సన్నిహితుల ద్వారా తెలసింది.

# జగన్‌రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాఖ కార్యదర్శి సవిత**

**పెనుకొండ, జనవరి 31 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాఖ కార్యదర్శి సవిత

జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్దంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాఖ కార్యదర్శి సవిత అన్నారు. బుధవారం పట్టణంలో తన క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. జగన్‌రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు. 72 రోజుల్లో ప్యాలెస్ పరిమితం అయ్యేందుకు స్దింగా ఉండాలని ఆమె ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్‌సిపి దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందన్నారు. జగన్‌రెడ్డి 4.9 ఏళ్లుగా ప్రజల్లోకి అడుగు పెట్టలేదని ఎన్నికలు వస్తున్నందున జగన్‌రెడ్డి సిద్దంతో బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్దమయ్యాడని విమర్శించారు. అవినీతి సొమ్ముతో ఎక్కడికక్కడ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని ఐదేళ్లలో ప్రతిపక్షాలు బ్యానర్ కట్టాలనుకున్నా, హోర్డింగ్ పెట్టాలనుకున్నా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అడ్డుకుందని వాపోయారు. నాలుగున్నరేళ్లుగా ఇలాంటి దౌర్జన్యాలు చేస్తూ ప్రతి పక్షాలను అణచివేసి నేడు ఎన్నికలకు సిద్దమవడం సిగ్గు చేటన్నారు. ఒకవైపు ఎన్నికలకు తాము సిద్దంగాఉన్నామని జగన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు వారిని ఓడించేందుకు సిద్దంగా ఉన్నారు అని అన్నారు. జగన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్ఆర్‌సిపిక అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్దమయ్యారని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత వైఎస్ఆర్‌సిపి జెండా కనుమరుగుకానున్నదన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన పార్టీ వైకాపా అని ఇలాంటి పార్టీప్రజలకు అవసరం లేదన్నారు. ఈ కురుక్షేత్ర ధర్మ యుద్దంలో టిడిపి-జనసేనలు గెలుస్తాయని ఆమె జోష్యం చెప్పారు. వైకాపా అసమర్థ, విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం నష్టపోయిందన్నారు. వైఎస్ఆర్‌సిపి నుంచి రాష్ట్రాన్ని కాపాడే బాధ్యతను యువతదే అన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలిపేస్తారని ఆమె ధ్వజమెత్తారు. ఈ క ఆర్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి.ఆంజినేయులు, మాజీ ఎంపిటిసి రమణమ్మ, ఎర్రమంచి మాజీ సర్పంచు సోము, కిష్టప్ప, ఎగువగడ్డ కృష్ణమూర్తి, ఐటిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, వాసుదేవరెడ్డి, బాబు, మేకలపల్లి ఆది తదితరులు పాల్గొన్నారు.

# 2.50 లక్షలకు చెరువు వేలం

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త**

అగళి సచివాలయంలో సర్పంచు లక్ష్మమ్మ అధ్యక్షతన కార్యదర్శి రంగనాథ్ వేలం పాట నిర్వహించారు. అగళి చెరువులో చేపల పెంపకం కోసం నరసింహరాజు అనే వేలం పాట దారులు 2.50 లక్షలకు వేలం పాడినట్లు తెలిపారు. ఇతను కర్ణాటక రాష్ట్రం శివనిగెరకు చెందిన వారు అదే విధంగా అగళి సంత మార్కెట్‌లోని చింత చెట్ల ఫలసాయాన్ని బేగారపల్లి హనుమంతరాయప్ప 75వేలకు వేలం పాట పాడినట్లు తెలిపారు. వేలం అయిన వెంటనే సగం డబ్బును చెల్లించారు.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభను విజయవంతం చేయండి

**- మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే**

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త**



సభను విజయవంతం చేయాలని కోరుతున్న దృశ్యం

ఫిబ్రవరి 2వ తేదిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అగళి మండలానికి విచ్చేయనున్నారని మాజీ మంత్రి నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే వై.టి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అగళి మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలతోపాటు సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులను కార్యకర్లను కలిసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలే మరోమారు పార్టీని విజయపతాన నడిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జిబి.శివకుమార్, కరుణాకర్, లాయర్ గోవర్ధన్‌రెడ్డి, కన్వీనర్ శ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ మహేంద్ర, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**పెనుకొండ, జనవరి 31 ప్రభాతవార్త**



కళాకారులతో ఎంపిడిఓ ప్రజా ప్రతినిధులు

వివిధ కళలను ప్రావీణ్యం పొందిన కళాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన గుర్తింపు కార్డులను ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని నాగలూరు బండపల్లి కురుభవాండ్లపల్లి గ్రామాలకు చెందిన 45 మంది కళాకారులకు జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి రామ్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ శివ, శంకరప్పలు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మునిమడుగు శ్రీనివాసులు, నాగలూరు బాబు, నాగార్జున, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్‌గా అంజయ్య

**పుట్టపర్తి రూరల్,జనవరి 31,ప్రభాతవార్త:**



పదవీ భాధ్యతలు చేపడుతున్న కమీషనర్ అంజయ్య

పుట్టపర్తి పురపాలక సంఘ నూతన కమీషనర్‌గా మల్లారపు అంజయ్య పదవీ భాద్యతలు స్వీకరించారు.సార్వత్రిక ఎన్నికల దృష్ట్య రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బదిలిలలో భాగంగా పుట్టపర్తి కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి ని రేపల్లె కమీషనర్‌గా బదిలీ చెయ్యగా ఒంగోలు అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీలో విధులు నిర్వహిస్తున్న అంజయ్యను పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్‌గా ప్రభుత్వం నియమించింది.బుధవారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్‌లో అంజయ్య భాద్యతలు తీసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని,ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు విన్నవిస్తే సత్వరమే పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ఛైర్మెన్ తుంగ ఓబుళపతి,వైస్ చైర్మెన్ తిప్పన్న,కౌన్సిలర్ సాయిగీత,మాధవరెడ్డి తదితరులు మర్యదపూర్వకంగా కలిశారు.

# అంకితభావంతో విధుల నిర్వహణ



ఎంపిడిఒను సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త**

గుత్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్‌గా రవీంద్రలు అంకితభావంతో విధులు నిర్వహించారని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, గుంతకల్లు వైస్‌చైర్మన్ నైరుతిరెడ్డి, తహశీల్దార్ మహబూబ్‌బాష, కమీషనర్ శ్రీనివాసులు, తదితరులు పేర్కొన్నారు. బుధవారం వారి పదవీవిరమణ పరస్కరించుకుని కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పార్టీలకు అతీతంగా వారు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ రంగస్వామి, సుభాష్‌రెడ్డి, ఎంఇఒ రవినాయక్, రాజ్‌కుమార్, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ముద్ర లోన్లు మంజూరు చేయాలి

**గుంతకల్లు టౌన్, జనవరి 31 ప్రభాతవార్త**



బ్యాంకు అధికారితో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

అర్హులైన ప్రతి పేదవారికి ముద్రలోన్లు మంజూరు చేయాలని బిజెపి పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ అన్నారు. బుధవారం ఆ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల వ్యాపారాల నిమిత్తం ఎలాంటి హామీ లేకుండా కేంద్ర ప్రభుత్వం 30 శాతం రాయితీతో అతి తక్కువ వడ్డీతో ముద్రలోన్ల సదుపాయం కల్పించిందన్నారు. అయితే కొంతమంది బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా అర్హులకు లోన్లు అందడంలేదన్నారు. నిబంధనల పేరుతో అధికారులు నెలలకొద్దీ లబ్దిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని పేర్కొన్నారు. అలాకాకుండా బ్యాంకు నిబంధనలను నోటీసు బోర్డులో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందించే బాధ్యత అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గుర్రం సూర్యనారాయణ, ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం మహేష్, విశ్వహిందూపరిషత్ సేవాప్రమోద్ బండి మురళి, నాయకులు వెంకటరాఘవ, మునిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సంకల్పబలంతో ఏదైనా సాధించవచ్చు

**గుంతకల్లు టౌన్, జనవరి 31 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పయ్యావుల రాధాకృష్ణ

విద్యార్థులు సంకల్పబలంతో ఏదైనా సాధించవచ్చని వక్తలు పేర్కొన్నారు. శ్రీశంకరానంద గిరిస్వామి డిగ్రీ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బళ్లారి శ్రీచైతన్య కళాశాలల చైర్మన్ డాక్టర్ పయ్యావుల రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించి గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. విశిష్ట అతిథి, కళాశాల కరస్పాండెంట్ కెసి హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని న్ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్‌చైర్మన్ రంగయ్య, ట్రెజరర్ అశ్వత్థమ్మ, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు డాక్టర్ కె.రామకృష్ణనాయుడు, డిఎ మురళీకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి, అధ్యాపకులు బి.కృష్ణయ్య, వెంకటరమణ, డాక్టర్ గోపి, డాక్టర్ సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికే జగనన్న ఆరోగ్య సురక్ష

**గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త**



చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా వైద్యసేవలను అందించేందుకు కృషి చేస్తోందని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం 3వవార్డు సచివాలయం పరిధిలోని 5, 6, వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తొలివిడత అన్ని వార్డుల ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించామన్నారు. ప్రజలు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బిందుభార్గవి, కృష్ణప్రసాద్, వరప్రసాద్, కౌన్సిలర్లు ఖాజాఖాన్, రాజేశ్వరి, మున్సిపల్ సిబ్బంది మురళీధర్, చం ద్రశేఖర్, షెక్షావలి, సుమన్‌దుర్గ, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకు

**గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త**



మున్సిపల్ సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాప్రతినిధులుగా తాము ఎంపికైనప్పటికి వార్డుల్లో సమస్యలు పరిష్కరించలేని తమకు ఈ కౌన్సిలర్ పదవులు ఎందుకంటూ కౌన్సిలర్లు ఫారుక్, ఖాజాఖాన్, వెంకటసుబ్బయ్య, తదితరులు మండిపడ్డారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన కౌన్సిల్‌మీట్ నిర్వహించారు. సాగునీరు. పారిశుద్ధ్యం, వీధిదీపాలు లాంటి సమస్యలు పరిష్కారం కావడంలేదని కౌన్సిలర్లు ఆరోపించారు. తల ఎత్తుకుని వార్డుల్లో తిరగలేకపోతున్నామని వాపోయారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని కమీషనర్ శ్రీనివాసులు హామి ఇచ్చారు. అనంతరం సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను వార్డులవారిగా పరిశీలించాలి

**గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త**



ఐటిడిపి సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో వార్డు, బూతుల వారిగా ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర తెలుగువపిాళ ప్రధాన కార్యదర్శి స్వప్న, ఐటిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పులికొండయాదవ్‌లు సూచించారు. స్థానిక అర్‌అండ్‌బి అతిథిగృహంలో బుధవారం కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాబు ప్రకటించిన మేరకు బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఓటరు వెరిఫికేషన్ గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రవిగౌడ్, మాజీ ఎంపిపి వీరేష్, మహమ్మద్‌అలి, దిల్‌కా శీనా, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి

**గుడిబండ, జనవరి 31 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గుడిబండ మండలంలో మండల ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన కరికెర, కెఎన్ పల్లి, మోరుబాగలు, గుణేమోరుబాగలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ బిలాల్, విఆర్ఓ నరసింహమూర్తి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పట్టు రైతులకు అందని ప్రోత్సాహకాలు

**- తీవ్రంగా నష్టపోతున్న రైతులు**

**గుడిబండ, జనవరి 31 ప్రభాతవార్త**



తెగుళ్లు సోకిన బల్బరీ పంట

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా పట్టు రైతులు నష్టాల పాలవుతున్నారు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్లలో మడకశిర నియోజకవర్గం నుంచి అత్యధికంగా పట్టుగూళ్లు వెళుతున్నాయి. మరీ ముఖ్యంగా గుడిబండ మండలం నుండి పెద్ద ఎత్తున పట్టుగూళ్లు వెళుతోంది. కానీ ఇటీవల పట్టు పంటకు తెగుళ్లు సోకడంతో పట్టు పంటలో ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పట్టు గూళ్ల పెంపకంపై రైతులు అంతగా ఆసక్తి చూపించలేకపోతున్నారు. దీనికి తోడు నాణ్యమైన పట్టుపురుగులు దొరక్కపోవడం స్థానికంగా పట్టుచాకి సెంటర్లు లేకపోవడంతో అధిక ధరలకు కర్ణాటక రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకొని కర్ణాటక రాష్ట్రం వారు చెప్పిన ధరలకే పట్టుపురుగులను కొనుగోలు చేసుకుని తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే గత ప్రభుత్వంలో కెజి పట్టు గూళ్లు 50 రూపాయలు ప్రోత్సాహకాలు అందించేవారు కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతులకు ప్రోత్సాహకాలు అందకపోవడంతో రైతులు పట్టు పంటపై ఆశను వదులుకొనే పరిస్థితి నెలకొంది. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలు అందాల్సి ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రైతులకు ప్రోత్సాహకాలు అందే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఉద్యోగిగా చేసిన సేవలే వ్యక్తికి గుర్తింపునిస్తాయి

**బుక్కపట్నం జనవరి 31 ప్రభాతవార్తా**



విఆర్ఓ నారాయణరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు.

ప్రభుత్వ ఉద్యోగి తన జీవితం లోఉద్యోగిగా చెసిన సేవలే వ్యక్తికి గుర్తింపునిస్తాయని ఎమ్మార్వో కరుణాకర్ పెర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృషాపురం గ్రామ రెవిన్యు అధికారిగా విదులు నిర్వహిస్తున్న బలం నారాయణరెడ్డి బుధవారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్బంగా మండల రెవిన్యు కార్యలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోల సభలో ఎమ్మార్వో కరుణాకర్ మాట్లాడుతూ నారాయణరెడ్డి తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిస్వార్ధమైన సేవలు అందించారని,విధులు నిర్వర్తించడంలో అంకిత భావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్నలను పొందాడని గుర్తుచేసుకున్నారు.అనంతరం కార్యాలయ సిబ్బంది నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

**- సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ప్యాకేజ్ 1,2కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను వెంటనే వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నందు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ వంశీకృష్ణ, సంబంధిత తహశీల్దార్‌లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ప్యాకేజీ 1లో 342 రహదారికొరకు ముదిగుబ్బ నుండి పుట్టపర్తికి 32 కిలో మీటర్ల దూరంనకు 54.77 హెక్టార్ల భూమికి గాను రూ.18,27,50,0300లు మంజూరైందని, అలాగే పాకేజీ-2కు సంబంధించి 32 కిలోమీటర్ల నుండి 79 కిలోమీటర్లవరకు 6.46 హెక్టార్లకు సంబంధించిన భూమికి గాను రూ.93,04,39,519లు ఆయా భూములు ఇచ్చిన రైతు లబ్ధిదారులకు ఇంత వరకు బ్యాంకు వివరాలు ఇవ్వలేనందున ఈ ప్రక్రియ వెంటనే పూర్తీ చేయాలన్నారు. ఎన్‌హెచ్ 716 (జి) బి.కొత్తకోట నుండి గోరంట్ల, గోరంట్ల నుండి హిందుపూర్, ఎన్‌హెచ్ 544 బెంగుళూరు-కడప విజయవాడ ఎన్‌హెచ్ 342 ముదిగుబ్బ-పుట్టపర్తి, పుట్టపర్తి నుండి కోడూరు, ఎన్‌హెచ్ 42 బత్తలపల్లి-ముదిగుబ్బ, కదిరికి సంబంధించి ఇప్పటి వరకు జరిగిన భూసేకరణ వివరాలను జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పెడింగ్ పనులు పూర్తీ చేయాలని, భూసేకరణలో భాగంగా మంజూరైన నష్టపరిహారం అందించడంలో ఏమైనా కుటుంబ కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అయితే వాటన్నింటినీ కోర్టులో డిపాజిట్‌చేయుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కప ట్నం, గోరంట్ల, చిలమత్తూరు,ముదిగుబ్బ, ధర్మవరంకు చెందిన తహశీల్దార్లు, నేషనల్ హైవే డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కలెక్టర్‌ను కలసిన జడ్పి సిఇఓ

**పుట్టపర్తి, జనవరి 31, ప్రభాతవార్త**



సంయుక్త కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న జడ్పి సిఇఓ నిదియా దేవి

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి సిఇఓ వైఖోమ్ నిదియాదేవి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నందు ఆమె పుష్పగుచ్ఛం అందించి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యసాధన, తదితర అంశాల గురించి చర్చించారు. అనంతరం జిల్లాను అభివృద్ధి పథంలో నిలబెట్టడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

07ATP31_07ATP31.qxd 31-01-2024 PM 11:03 Page 1



## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకై వినతి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీమార్కండేయస్వామి గుడి వద్ద శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సభ్యులు బుధవారం మున్సిపల్ కమీషనర్ రవికుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కుంటే సాయిచరణ్‌రావు, కుంటే గంగాధర్‌రావు, మహేంద్రకర్, నాగరాజు, బాలనాగిరెడ్డి, హరిచంద్రారెడ్డి, పూజారి ఆంజనేయులు, గణేష్, భరత్, చెన్నారంగనాయకులు, పోతుల గంగాధర్, శ్రీనివాసరావు, మహేష్‌స్వామి, విజయశేఖర్‌రెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్, నాగేష్, రామచంద్ర, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేను పరిశీలించిన ఎంపిడిఒ

**పుట్లూరు, జనవరి 31 ప్రభాతవార్త**



కులగణన సర్వే పరిశీలిస్తున్న ఎంపిడిఒ

కులగణన సర్వేకు సంబంధించి బుధవారం ఎంపిడిఒ యోగానంద రెడ్డి కందికాపుల సచివాలయంలో పరిశీలించారు. ఇందులో భాగంగా కుల గణన సర్వే ఎంత మేరకు పూర్తి చేశారు అన్న విషయాలను సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎంపిడిఒకు సన్మానం



ఎంపిడిఒ యోగానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ యోగానందరెడ్డిని ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎంపిడిఒ యోగానందరెడ్డి వైఎస్ఆర్ కడప జిల్లాకు బదిలీ కావడంతో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ యోగానందరెడ్డి మాట్లాడుతూ తాను ఇక్కడ పనిచేసిన కాలంలో తనకు సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఉపాధి సిబ్బంది, పత్రికావిలేకరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాత్కాలికంగా సద్దుమణిగిన స్థల సమస్య



పునాదులను మట్టితో పూడ్చుతున్న దృశ్యం

**యాడికి, జనవరి 31 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామం జామియా మసీదు వెనుక భాగంలో వున్న స్థలాన్ని ఆక్రమించుకుని ఓ వ్యక్తి భవన నిర్మాణానికి పునాదులు తీయడం చూసి స్థానిక ముస్లింలు మంగళవారం పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. స్పందించిన సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆక్రమణదారుని అతనికి ఉన్న హక్కు పత్రాలను పరిశీలించి లాయర్ నోటీసులను హక్కు పత్రాలుగా చెల్లవని, వెంటనే ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలపడంతో వెంటనే పునాదులు మట్టితో పూడ్చడం జరిగిందని స్థానికులు తెలిపారు. సున్నితమైన ఈ సమస్యను సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డిలు నియమ, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం పట్ల ముస్లిం సోదరులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డ, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతలాయపల్లి గ్రామానికి చెందిన మిద్దె పుల్లన్న కుమారుడు బాలు, కృష్ణవేణి దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కుటుంబసభ్యులు, స్నేహితులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**యాడికి, జనవరి 31 ప్రభాతవార్త**



రక్తదానం చేసినవారు

సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జెసి లక్ష్మీ రక్తహీనతతో బాధపడూ ఏ నెగిటివ్ రక్తం అవసరం కాగా అత్యంత అరుదైన గ్రూప్ కావడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని సంప్రదించారు. ఫౌండేషన్ సభ్యులు చొరవ తీసుకుని యాడికి ఆంజనేయస్వామికాలనీకి చెందిన గురజాల తేజ్‌కుమార్‌రెడ్డికి సమాచారం చేరవేసి యాడికి నుండి బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి వెళ్లి ఏ నెగెటీవ్ రక్తాన్ని దానం చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మరొక యూనిట్ రక్తం కొరకు తాడిపత్రిలోని సుంకులమ్మపాలెంకు చెందిన ఆంజనేయులుకు విషయం తెలియ చేయడంతో అక్కడి నుండి బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి వెళ్లి ఏ నెగెటీవ్ రక్తాన్ని దానం చేశారు. దీంతో ఫౌండేషన్ వారికి మణికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమానికి పెద్దపీట

### -ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**



చిన్నారిని పలుకరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రాష్ట్రంలో సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 25వవార్డులో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జబ్బార్, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రసాద్‌ను పరామర్శించిన జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**



రామాంజినేయులును పరామర్శిస్తున్న జెసి

పట్టణంలోని శ్రీనివాసపురంకు చెందిన ఇగుడూరు ప్రసాద్ గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జె.సి అభిమాని రామాంజినేయులు అనారోగ్య సమస్యతో కాలు తీసివేయడంతో వారి ఇంటికి జె.సి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## తేదేపాను ఆదరించండి - జెసి అశ్మిత్‌రెడ్డి



కాలనీవాసులను పలుకరిస్తున్న జెసి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 28వవార్డు విజయనగర్‌కాలనీలో బుధవారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు రుణాలు మాఫీ చేయాలి

**పుట్లూరు, జనవరి 31 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

రైతన్నలకు లక్ష రూపాయల లోపు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయాలని బిజెపి శింగన మల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. పుట్లూరు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు, ఇతర రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది పంటలు సరిగా పండలేదన్నారు. కొంత మంది రైతులు పంటలు కూడా వేయలేదన్నారు. ఖరీఫ్, రబీ సీజనల్లో కూడా రైతులు పంట వేయలేదన్నారు. దేశానికి రైతు వెన్నెముక అంటారని రైతు పంట పండిస్తే అన్ని రకాల వ్యాపారాలు జరుగుతాయని, ప్రతి ఒక్క వ్యాపారం రైతు మీదనే ఆధారపడి వుందన్నారు. రైతు లేనిదే ఈ సమాజం లేదన్నారు. అలాంటి రైతులను విస్మరించడం వారి ఆర్థిక కష్టాలను తీర్చాలని, రైతులందరికి లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, అనంత శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రామాంజినేయులురెడ్డి, వి.చెన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఎన్ఎంయు కృషి



సమావేశంలో పాల్గొన్న ఎన్ఎంయు నాయకులు

**కదిరి, జనవరి 31 ప్రభాతవార్త**

ఆర్టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఎన్ఎంయు పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కదిరి ఉద్యోగులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టిసిలో అత్యున్నత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కమిటీ బ్రహ్మానందరెడ్డి, కోటేశ్వర్‌రావు, రవివర్మ, కృష్ణమోహన్‌లతో బుధవారం మజ్దూర్ అసోషియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వైవి.శ్రీనివాసరావు, శ్రీనివాసరాజులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టిసి ఉద్యోగుల అనేక సమస్యలను పరిష్కారం చేసినట్లు వారు తెలిపారు. ఉద్యోగుల భద్రత, సర్క్యులర్ అమలుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని కమిటీ కోరినప్పటికీ ఆర్టిసి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సమస్యలు పరిష్కారం కావడం కదిరి ఆర్టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోక హరిమోహన్, ఎన్‌వి.రమణలు హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుండి యువతచైతన్యయాత్ర

**యాడికి, జనవరి 31 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి గురువారం నుండి యాడికి మండలంలో యువచైతన్యయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 1న ఉదయం గుడిపాడు, కుందనకోట, చింతలాయపల్లి, మధ్యాహ్నం బోయరెడ్డిపల్లి, కమలపాడు, వీరన్నపల్లి, 2వతేదీన ఉదయం తిరునాంపల్లి, చిక్కేపల్లి, కొత్తపల్లికాలనీ, నిట్టూరు, మధ్యాహ్నం తిప్పారెడ్డిపల్లి, కొట్టాలపల్లి, కొత్త పెండేకల్లు, 3న ఉదయం తిమ్మాపురం, వేములపాడు, నగరూరు, మధ్యాహ్నం భోగాలకట్ట, వెంగన్నపల్లి, పుప్పాల, పుప్పాలతాండా, 4న ఉదయం కొత్తపల్లి, తూట్రాళ్లపల్లి, రామరాజుపల్లి, కూర్మాజిపేట, మధ్యాహ్నం చందన, దైవాలమడుగు, రాయలచెరువు, 5న ఉదయం కేశవరాయునిపేట, లక్షుంపల్లి, మధ్యాహ్నం పచ్చారుమేకలపల్లి, పిన్నేపల్లి, 6న ఉదయం పెద్దపేట, రామన్నగుడిసెలు, కత్తిమానుపల్లి, ఓబులాపురం, మధ్యాహ్నం కోనఉప్పలపాడు, 7న యాడికిలో యువచైతన్యయాత్ర నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ రుద్రమనాయుడు, నాయకులు తెలిపారు. తేదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి యువచైతన్యయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

## మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశాం

### - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్‌పరికి నజిమున్నీసా సాధిక్

**కదిరి, జనవరి 31 ప్రభాతవార్త**

ఐదు సంవత్సరాల కాలంలో కదిరి మున్సిపాలిటీని ఎంతో అభివృది దచేశ్యామ్నఇ ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ హాల్‌లో జరిగిన కౌన్సిల్‌హాలులో జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథి హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసీ సాధికర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది వేరువేరుగా దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో కదిరి నియోజకవర్గానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. కోవిడ్ సమయంలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి కోవిడ్ నుంచి కాపాడామన్నారు. నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లెకు సైతం తారు రోడ్డు వేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఐదేళ్ల కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్లు, కృపాకర్‌రెడ్డి, రంగారెడ్డి, ఫయాజ్, ఇస్మాయిల్, ఖాసీం, పట్టణ అధ్యక్షులు జీలాన్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామప్పనాయుడు మృతి పార్టీకి తీరని లోటు



రామప్పనాయుడు అంత్యక్రియల్లో పాల్గొన్న పల్లె

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోయపాటి రామప్పనాయుడు(85) మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. రామప్పనాయుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి అనంతపురంలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని ఓడిసి మండలం నాయనవారిపల్లికి తరలించారు. బుధవారం పల్లె రఘునాథరెడ్డి స్వగ్రామం చేరుకుని పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేశారని, మాజీ ఎంపీపి, కదిరి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్, మాజీ రాష్ట్ర రైతు సంఘం నాయకులుగా ఎన్నో పదవులను అలంకరించి వన్నె తెచ్చారన్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, మాజీ ఎంపిటిసి రాజారెడ్డి, టిఎన్‌టియుసి నిజాం, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, పార్లమెంట్ రైతు సంఘం మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బడిశం రామాంజినేయులు, బోయ సాధికార సమితి కొండే ఈశ్వరయ్య, తెలుగుయువత జయచంద్రారెడ్డి, యనమల గంగాధర్, ఎస్సీ సెల్ గంగాద్రి, మైనార్టీ సెల్ ఇర్షాద్ తదితరులు ఉన్నారు.

## ఆదర్శప్రాయుడు రామప్పనాయుడుగారు : సామకోటి

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న సామకోటి

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిషలు పాటుపడ్డ వ్యక్తి రామప్పనాయుడు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ రామప్ప నాయుడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న సామకోటి మృతుని స్వగ్రామం నాయనవారిపల్లిలో రామప్పనాయుడు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ..... తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి రామప్పనాయుడు గారు ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం చేసి నాటి నల్లమాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడంలో కీలకప్రాత పోషించిన వ్యక్తి అన్నారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. నేటి రాజకీయ నాయకులకు ఆయన జీవితం ఆదర్శం అన్నారు. ఆయన వెంట స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిందే



రిలే నిరాహార దీక్షలో పాల్గొన కార్మికులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**

అర్హులైన ఇళ్లులేని భవన నిర్మాణ కార్మికులు ఇంటి పట్టాలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహాదీక్షలు బుధవారం రెండవ రోజూ కొనసాగాయి. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, శ్రీరాములు మాట్లాడుతూ.... ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో అందరికి ఇంటి నివేశస్థలాలు కేటాయించిందన్నారు. అదే విధంగా అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేరు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఇసుక కొరత వల్ల ఉపాధిలేక భార్య పిల్లలను అద్దె ఇళ్లలో వదిలేసి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇటు అద్దెలు చెల్లించలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కిష్టప్ప, కార్యదర్శి రవి, ట్రెజరర్ సూరి, కార్మికులు శ్రీనివాసులు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ద్వారా రెగ్యులర్ నియామకాలు చేపట్టాలి

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**

డిఎస్సీ ద్వారా చేపట్టే నియామకాలు అన్ని రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్ లాజమ్, మారుతి ప్రసాద్‌లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మంత్రి వర్గ ఉప సంఘం ఉపాధ్యయ ఖాళీలను భర్తీ చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే డిఎస్సీ ద్వారా నియమించడే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల గౌరవ వేతనం ఇస్తామని తీసుకున్న నిర్ణయం కూడా అప్రెంటీస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించ డమేనని డిటిఎఫ్ భావిస్తోందన్నారు. డియస్సీ ద్వారా చేపట్టే నియామకాలు రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలని వారిని పూర్తి వేతనంతో నియమించాలని డిమాండ్ చేశారు.

## ఆలయ పునఃనిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు గ్రామంలో వెలసిన శ్రీపప్పూరమ్మ దేవత ఆలయ పునఃనిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి అధికారికి ఆత్మీయ వీడ్కోలు



ఎంపిడిఓ శకుంతలను సత్కరిస్తున్న మండల అధికారులు

**నల్లచెరువు, జనవరి 31, ప్రభాతవార్త:**

నల్లచెరువు మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న శంకుతల ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలుకు బదిలీ కావడంతో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు కలిసి బుధవారం ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ శకుంతలకు సన్మాన వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శకుంతలకు అధికారులు, తోటి సిబ్బంది దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించి వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యానంతరం ప్రజలకు తోటి సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఇంతగా ఆదరించిన ప్రతి ఒక్కరికీ ఏ లోటు లేకుండా ఉద్యోగ వృత్తి అనంతరం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రతి ఒక్క సిబ్బంది అందరూ సహకరించారని తెలిపారు. ఎంపిపి మాట్లాడుతూ రాజకీయ పలుకుబడులు, ప్రజా ప్రతినిధులు పౌరులకు అనుసంధానకర్తగానే అన్ని వర్గాల మన్ననలు పొందిన ఎంపిడిఓ మండల అధికారిగాపని చేసిన అధికారిగా నేడు మండలం నుండి కర్నూలుకు బదిలీ కావడంతో మహోన్నత అధికారిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ రవికుమార్, ఎంఈఓ తిరుపాల్‌నాయక్, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ పంఛరత్నమ్మ, ఉత్తన్న, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, రఫీ, లక్ష్మీ, రామాంజి, డైరెక్టర్ ఆదిమూర్తి పాల్గొన్నారు.

## బిఎస్ మక్బుల్ అహ్మద్‌కి ఘనస్వాగతం



మండల కన్వీనర్ హైదర్‌వలి తేనేటి విందులో పాల్గొన్న మక్బుల్ అహ్మద్

**నల్లచెరువు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి ఆహ్వానం మేరకు వారి ఇంటికి విచ్చేసిన కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్‌కు నల్లచెరువు మండల వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బట్టి హైదర్‌వలి వారిట్లో తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3న శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నుండి పూజలందుకొని అనంతరం పోలేవాండ్లపల్లి, కొత్తపల్లి తండా గ్రామాలకు ప్రచారం నిర్వహిస్తామని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు నాయకులు, అభిమానులు సిద్ధంగా ఉండాలని, కదిరి నియోజకవర్గంలో మూడోసారి ముచ్చటగా వైసిపిజెండా ఎగర వేయాలని, ప్రతి కార్యకర్తని కోరడంజరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి విశ్వనాథ్‌రెడ్డి, పాలయేకరి డైరెక్టర్ దశరథరామయ్యానాయుడు, కె.పూలకుంట సర్పంచ్ యూసుఫ్, షమీవుల్లా, అల్లుగుండు సర్పంచ్ జిలాన్, బాలేపల్లి తండా హైటెక్ రమణ, తవళంమర్రి కృష్ణారెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, కల్లిపల్లి శ్రీనివా సులు, శ్రీధర్‌రెడ్డి, లోటరీ మౌలా, వాల్మీకి అంజి, రామ్‌కిషోర్‌రెడ్డి, బాబురెడ్డి, శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పసుపులేటి హరి, రఫీ, హనుమంతురెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్, దోడెప్ప, వెంకటరమణ, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## ఫీల్డ్ లెవెల్‌లో ఈ-పంట నమోదు సూపర్ చెకింగ్

**తనకల్లు, జనవరి 31, ప్రభాతవార్త:**



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ఈ-పంట నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఫీల్డ్ లెవెల్‌లో పంట నమోదు అయిందా లేదా అని సూపర్ చెకింగ్ చేయడం కొరకు జిల్లా నుండి జిల్లా వ్యవసాయ అధికారి అయిన వైవి సుబ్బారావు తనకల్లు మండలంలోని తవళం, గేమేనాయక్ తండా, ముండ్లవారిపల్లి మరియు కొక్కంటి, కొండవెనుకపల్లి గ్రామాలలో పొలాలని వెళ్ళి ఈ పంట నమోదు అయిన రైతుల పొలాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సూపర్‌చెకింగ్‌లో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, విఏఏ చిన్నికృష్ణ తవళం, గేమేనాయక్ తండా విఏఏ షబానా, కోట్లపల్లి విఏఏ రజిత, కొక్కంటి విహెచ్ఏ కార్తీక్, ముండ్లవారిపల్లి సర్పంచ్ మునేనాయక్, ఆ గ్రామాలలోని రైతులు ఈ పంట నమోదు తనిఖీలో పాల్గొనడం జరిగింది.

## నేడు నూతన సమన్వయకర్త ఆత్మీయ పలకరింపు కార్యక్రమం

**గాండ్లపెంట,జనవరి 31,ప్రభాతవార్త**



మక్బుల్ అహమ్మద్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో 175కి 175 స్థానాలతో అధికారం చేపట్టాలనే లక్ష్యంతో వేగం పెంచుతూ అదిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అందులో భాగంగా గాండ్లపెంట మండల కేంద్రానికి విచ్చేస్తున్న మన కదిరి నియోజకవర్గ సమన్వయ కర్త బిఎస్ మక్బుల్ అహమ్మద్‌గారిని ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగా గాండ్లపెంట మండల కేంద్రం నందు ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కావున గాండ్లపెంట మండల ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, మండల సింగిల్‌విండో అధ్యక్షులు, జడ్పి కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, రాష్ట్ర బీసి డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఉప సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారదులు, అనుభంద సభ్య సభ్యులు, అబిమానులు, మండల మరియు పంచాయతీ ప్రజలు ప్రతి ఒక్కరూ గురువారం మధ్యాహ్నం 1 గంటకు గాండ్లపెంట మండల కేంద్రానికి చేరుకోని ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

